

# నింగీ నేల

-శైలకుమార్

"యు ఆర్ ఎ పెసిమిస్ట్!" అన్నాడు జగదీష్, గ్లాసుల లోకి విస్కీ పోస్తున్న గిరిధర్‌ను ఉద్దేశించి. తల ఎత్తి ఒకసారి జగదీష్‌ను చూసి చిన్నగా నవ్వి, తిరిగి గ్లాసులలోకి విస్కీ పోయటంలో నిమగ్నమయ్యాడు గిరిధర్.

ఆరుబయట బాల్కనీలో కూర్చున్నారు గిరిధర్, జగదీష్, డాక్టర్ విజయ్. తెల్లగా, స్వచ్ఛంగా పడుతూంది వెన్నెల. బాల్కనీకి దూరంగా ఉన్న గదిలో ఒక దీపం వెలుగుతూంది. చుట్టుపక్కల అంతా నిశ్శబ్దం.

"పెసిమిస్ట్ అంటే ఎవరో నీకు తెలుసా?" ప్రశ్నించాడు డాక్టర్, జగదీష్‌ను. అక్కడ ఉన్న వారందరిలో డాక్టరే పెద్ద. ఎన్‌సైక్లోపీడియా అని అంటారు డాక్టర్ని మిత్రులందరూ.

"ఒక ఉదాహరణతో చెబుతాను" అని సిగరెట్ వెలిగించుకుని, అందరి ముఖాలూ పరికించాడు జగదీష్. "ఎదురుగా ఉన్న విస్కీ బాటిల్‌లో సగానికి విస్కీ ఉంది. అవునా" అన్నాడు డాక్టరును ఉద్దేశించి.

"ఊఁ" అన్నాడు డాక్టరు నవ్వుతూ.

"బాటిల్‌ను చూసి ఇంకా సగం బాటిల్ విస్కీ ఉందిరా అనుకునే వాడు ఆప్టిమిస్ట్. అయ్యో! అప్పుడే సగం బాటిల్ అయిపోయిందే అనేవాడు పెసిమిస్ట్. ఏమంటారు?" అన్నాడు జగదీష్.

లోలోన నవ్వుకుంటూ ఇద్దరినీ చూస్తున్నాడు గిరిధర్.

"కాస్సేపు వాదనలు అలా ఉంచి కానివ్వండిరా" అంటూ గ్లాసు అందుకున్నాడు విజయ్. అందరూ గ్లాసులు అందుకొని ఛీర్స్ చెప్పుకుని నెమ్మదిగా తాగటం ప్రారంభించారు.

"జగదీష్! అంతా తెలిసి ఎందుకు గిరిని పెసిమిస్ట్ అనుకుంటున్నావు?" అడిగాడు డాక్టర్. తాగుతున్న గ్లాసు కింద పెట్టాడు జగదీష్. "ఎందుకంటే, గిరి జీవితాన్ని ఎంతో సీరియస్‌గా తీసుకుంటున్నాడు. పైగా, మనిషికీ, మనిషికీ మధ్య ఏ సంబంధమూ శాశ్వతం కాదని అంటూ ఉంటాడు. అందుకని" అన్నాడు.

"అంటే, శాశ్వతమైన సంబంధాలు ఉన్నాయంటావా?" అంతవరకు మౌనంగా ఉన్న గిరిధర్ ప్రశ్నించాడు.

"తప్పకుండా ఉన్నాయి" టక్కున సమాధానం ఇచ్చాడు జగదీష్.

"చూడు, జగదీష్! జీవితాన్ని సమగ్రంగా పరిశీలించి, అన్ని కోణాల్ని దర్శించి ఉంటే నువ్వీ మాట అనే వాడివి కాదు. మనిషికీ, మనిషికీ మధ్య ఏ సంబంధమూ శాశ్వతం కాదు. ముఖ్యంగా ఈ సమాజంలో మనుషుల మధ్య సంబంధాలను, ప్రేమను నిర్ణయించేది కేవలం డబ్బు మాత్రమే. తల్లికూడా సంపాదిస్తూ సౌకర్యాలు కల్పించే కొడుకునే ఎక్కువగా ప్రేమిస్తుంది. భార్యకూడా అంతే. ఈ వ్యవస్థలో మనిషి నిజమైన ప్రేమను, సంబంధాలను పొందటం చాలా కష్టం. ఒక వేళ పొందినా నిలబెట్టుకోవడానికి మళ్ళీ డబ్బు అవసరం. డబ్బు ముందు సంస్కారమూ, హృదయమూ విలువలూ ఏవీ పనిచెయ్యవు" అన్నాడు దీరంగా యోగిలా గిరిధర్.

"అయితే, ఈ వ్యవస్థలో. . ."

"ఒరేయ్!" మాట్లాడబోతున్న జగదీష్‌ను వారించాడు విజయ్. "ఏదో సరదాగా తాగుదామని వస్తే ఏమిట్రా ఈ వాదనలు? ఈ ప్రశాంతమైన వాతావరణంలో పారిజాతాల్లాంటి వెన్నెల్లో హాయిగా అనుభవించక ఎందుకీ వాదనలు?" విసుగ్గా అన్నాడు విజయ్.

"ఓకే ఓకే. లెట్ అజ్ స్టాప్ దిస్." మాట్లాడబోతున్న గిరిధర్‌ను వారించాడు డాక్టర్.

మళ్ళీ నెమ్మదిగా తాగటం ప్రారంభించారు అందరూ. కాలం గడుస్తూంది.

"ఏమిట్రా అంత జోరుగా మాట్లాడటమే మానేశారు?" మళ్ళీ అన్నాడు విజయ్.

"అచ్చా! నేను మీకో కథ చెబుతాను. వింటారా?" అడిగాడు డాక్టర్.

"అలాగే" అంటూ ఒప్పుకున్నారు అందరూ. డాక్టరు ఎప్పుడు ఏది చెప్పినా దాని వెనక ఏదో ఆలోచన ఉపయోగం ఉంటాయని వారి నమ్మకం. చెప్పటం ప్రారంభించాడు డాక్టరు.

*

భోజనం చేసి ఏదో వ్రాసుకుంటున్న కళ్యాణ్ కాలింగ్ బెల్ మోగడంతో లేచి తలుపు తీశాడు. ఎదురుగా తనకు పరిచయం లేని అమ్మాయి. ప్రకృతి లోని పచ్చదనాన్నంతా ఒక్క చోట చేర్చినట్లున్న

ఆకుపచ్చని చీర, ప్రపంచంలోని సౌందర్యం అంతా నిండి అర్థం చేసుకోమన్నట్లు కనుపించే విశాలమైన కళ్ళు, తీర్చి దిద్దినట్లున్న ముక్కు, ఎర్రవిబుగ్గలపై మరింత ఎర్రగా అక్కడక్కడ ఉండి అందాన్ని పెంచుతున్న మొటిమలు, ముఖం మీద తెల్లగా ముత్యాల్లా మెరుస్తున్న చిరుచెమట, ఎరుపూ నలుపూ కాక వంపు తిరిగి ఆ వంపులో ఒయ్యారాన్నంతా ఒలకబోస్తూ కవ్వించే పెదవులు. 'అందం అంటే ఇలాగే ఉంటుంది కాబోలు!' అనుకున్నాడు కల్యాణ్.

తలుపు తెరిచి అలాగే నిలుచుండి పోయిన కల్యాణ్‌ను చూస్తూ—"శ్రీదేవి లేదాండీ?" అని ప్రశ్నించింది తడబడుతూ ఆమె.

"ఉంది. లోపలికి రండి" అంటూ తేరుకొని ఆహ్వానించాడు కల్యాణ్. "శ్రీదేవీ!" అని పిలుస్తూ లోపలికి వెళ్ళాడు.

"ఒరేయ్, అన్నయ్యా! ఇలా రా. మా ఫ్రెండ్‌ను పరిచయం చేస్తాను" అంటూ పిలిచింది శ్రీదేవి. బట్టలు వేసుకుని వాళ్ళిద్దరూ కూర్చున్న గదిలోకి వెళ్ళాడు కల్యాణ్.

"ఒరేయ్! ఈవిడ నా క్లాస్‌మేట్, లహరి. వీడు మా అన్నయ్య, కల్యాణ్. రీసెర్చి చేస్తున్నాడు" అంటూ పరిచయం చేసింది శ్రీదేవి.

"నమస్తే!" అంది లహరి. ప్రతినమస్కారం చేసి కూర్చున్నాడు కల్యాణ్.

"మీ రీసెర్చి టాపిక్ ఏమిటండీ?" ప్రశ్నించింది లహరి, కల్యాణ్‌ను.

"చలం మ్యాజింగ్సు, ప్రీ."

"చలం మీద చేస్తున్నారా!" అంది కాస్త ఆశ్చర్యంగా.

"ఏం, అలా అడిగారు?" నవ్వుతూ అన్నాడు, ఆశ్చర్యం చూపిస్తున్న ఆమె ముఖంలో కళ్ళు మరీ పెద్దవి కావటం గమనించి.

"ఎందుకో నాకు చలం అంటే ఇష్టం లేదండీ!" అంది.

"దానికి కారణం ఆయనను సరిగ్గా అర్థం చేసుకోకపోవటమే. ఏ స్త్రీల కోసమైతే చలం పోరాడి సాహిత్య సృష్టి చేశాడో వాళ్ళే ఆయనను సరిగ్గా అర్థం చేసుకోవటం లేదు" అన్నాడు కల్యాణ్.

"అన్నయ్యా! మీ రిద్దరూ మాట్లాడుతూ ఉండండి. నేను కాఫీ పట్టుకొస్తాను" అంటూ సమాధానం కోసం చూడకుండా లోపలికి వెళ్ళింది శ్రీదేవి. కొద్దిసేపు ఇద్దరూ మౌనంగా కూర్చుండి పోయారు.

"నేను మీ కథలు చదువుతూ ఉంటానండీ" అంది లహరి, మౌనాన్ని ఛేదిస్తూ.

"అలాగా! థాంక్సండీ" అన్నాడు కల్యాణ్, లోపల లోపల ఆమెకూడా తన కథలు చదువుతున్నందుకు ఆనందిస్తూ.

"మీరేమీ అనుకోనంటే ఒక విషయం చెబుతాను" అంది.

"ఒ ఎస్! దాని దేముంది? చెప్పండి" అన్నాడు.

"ఆ మధ్య మీరు వ్రాసిన కథలో నాకు లలిత పాత్ర ఏమాత్రం నచ్చలేదు. చివరి వరకూ అతన్నే అంత గాఢంగా ప్రేమించిన ఆమె ఒక్క సంఘటన



ఒకావిడ ఉన్నట్లుండి ఊగ సాగింది. చూసిన వారంతా పూనకం అన్నారు. ఆమె జుట్టంతా విరబోసుకుంది. అది చేస్తాను. ఇది చేస్తాను అని అరవసాగింది.

జనం ఆమెను శాంతించమని వేడుకున్నారు. ఏం కావాలో చెప్పు తల్లీ అన్నారు.

మేక కావాలి, గొర్రె కావాలి అంటూ ఆమె కోర్కెలు వెల్లడిస్తూంది. లేకపోతే ఊరును తగలబెట్టేస్తానంది.

జనం భయపడి పోయారు. అంతలో ఒక పెద్దమనిషి అక్కడికి వచ్చి "ఒసి నీ కడుపు కాలా! ను వ్విక్కడ న్నావా? అక్కడ నీ కోడిపెట్టని కుక్కెత్తుకు పోయిందో" అన్నాడు.

"ఒలమ్మో ఒలయ్యో. . . నా కోడి" అంటూ పరుగు లంకించుకుంది పూనకమ్మ.

శేఖర్

తోనే అతన్ని వదిలిపెట్టి వెళ్ళిపోవటం ఏమీ బాగా లేదు. మీగారే వాళ్ళను కావాలని విడదీసినట్లుంది. అంతలా ప్రేమించిన ఆమె అతడిని క్షమిస్తుందే కాని, వదిలివెళ్ళదు" అంది, కాస్త ఆవేశంగా లహరి.

ఆమెలోని విమర్శన జ్ఞానానికి సంతోషించాడు కల్యాణ్.

"చూడండి, లహరిగారూ! కొన్ని అనుభవాల్ని జీవితంలో వ్యక్తిగతంగా మనం దర్శించినప్పుడు తప్ప నిజం అని నమ్మలేం. ఆ కథ చదివిన చాలామంది పాఠకులు లలిత పాత్రపై మీ లాగే వ్యాఖ్యానించారు. కాని, నేను వారితో ఏకీభవించలేను. ఇద్దరు వ్యక్తులు ప్రేమించుకున్నప్పుడు ఎదుటి వారి ప్రేమ సర్వస్వం తమకే చెందాలని కోరుకోవటంలో తప్పు లేదు. దానికి ఎక్కడ భంగం వాటిల్లుతుందో అని భయపడింది కాబట్టే దూరమైంది ఆమె. మీరు కథను బాగా ఆలోచిస్తే మొదటినుంచీ లలితే వాళ్ళ ప్రేమలో ఎక్కువ చొరవ చూపింది. అంత గాఢంగా ప్రేమించింది కాబట్టే సహించలేక పోయింది."

"అంత గాఢంగా ప్రేమించింది కాబట్టే అతనికి దూరం కాదు అంటాను" అంది లహరి.

"ఏమిటీ? ఏదో వాదించుకుంటున్నారు" అంటూ కాఫీకప్పులతో ప్రవేశించింది శ్రీదేవి.

"ఏమీ లేదమ్మా. ఒక కథను విమర్శిస్తూంది మీ ఫ్రెండ్" అన్నాడు, లహరిని ఓరగా చూస్తూ కల్యాణ్.

"కథలు హాయిగా చదివి అవతల పారేస్తానే తప్ప విమర్శలూ అవీ అంటే నాకు పరమ బోర్" అంది శ్రీదేవి.

"మొత్తానికి సైన్సు గ్రూప్‌లో ఉన్నా, మీకు సాహిత్యంలో మంచి ప్రవేశం ఉంది" అన్నాడు, లహరిని ఉద్దేశించి కల్యాణ్.

"ఒరేయ్! ఆదికూడా ఈమధ్య కథలు వ్రాయాలనుకుంటూందిలే" అంది శ్రీదేవి.

"ఛీ! అదేమీ లేదంటీ" అంది లహరి. మళ్ళీ వాళ్ళ మాటల్లో పడ్డారు శ్రీదేవి, లహరి.

ఇంట్లోకి వెళ్ళాడు కల్యాణ్.

"ఇక నే వెళతా, దేవీ" అంటూ లేచింది లహరి.

"శ్రీదేవీ! నేను బయటికి వెళుతున్నా" అంటూ వచ్చాడు కల్యాణ్.

"స్కూటర్ తీసుకుని వెళుతున్నావా?" అని అడిగింది శ్రీదేవి.

"ఆ" అన్నాడు.

"అయితే లహరిని మొండ్లున్ బజారు దగ్గర డ్రాప్ చెయ్యకూడదూ? బస్సులు కూడా ఇప్పుడు దొరకవు దానికి" అంది శ్రీదేవి.

"ఆవిడకి అభ్యంతరం లేకపోతే అలాగే" అన్నాడు కల్యాణ్.

ఎందుకు 'రండి' అంటుందేమో అనుకున్నాడు కాని, ఆమె అలా అనక వస్తానని శ్రీదేవికి చెప్పి అతని వెంట నడిచింది. తొలి పరిచయంలోనే స్కూటర్‌పై తనతోబాటు వస్తున్న ఆమె చొరవకు ఆశ్చర్యంతో బాటు ఆనందించాడుకూడా.

మొండ్లున్ బజార్‌లో స్కూటర్ దిగుతూ—"మీకు చాలా శ్రమ ఇచ్చాను" అంది లహరి.

"ఇందులో శ్రమే ముందండి?" అన్నాడు నవ్వుతూ.

"మీరు ఒకసారి శ్రీదేవితో కలిసి మా ఇంటికి రావాలి" అని ఆహ్వానించింది.

"అలాగే" అని స్కూటర్ గేర్ మార్చి ముందుకు సాగిపోయాడు కల్యాణ్.

అలా పెరుగుతూనే ఉంది వాళ్ళిద్దరి పరిచయం. సాధారణంగా యూనివర్సిటీలో కనిపిస్తూ ఉంటుంది లహరి కల్యాణ్‌కు—కొన్నిసార్లు శ్రీదేవితో, కొన్నిసార్లు ఒంటరిగా. అప్పుడప్పుడు తన స్కూటర్‌పై డ్రాప్ చేసేవాడు ఆమెను. ఇద్దరి మధ్య చనువు పెరిగింది. ఒకరి మీద ఒకరికి ఒక విధమైన అధికారం వచ్చింది.

అంతవరకు సాహిత్యమూ రీసెర్చీ తప్ప వేరే ఆలోచనలు లేవు కల్యాణ్‌కు. ఇప్పుడు వాటితోబాటు వాటికన్నా బలంగా తీవ్రంగా లహరిపై ఆలోచనలు ఆక్రమించుకున్నాయి అతన్ని. ఆమె చిరు దరహా

శబ్దస్పర్శకు పులకరించిపోయి తన కథల్ని విమర్శిస్తున్న ఆమె పెదవుల మృదుత్వానికి పరవశించి మౌనంగా ముగ్ధలా తను చెబుతున్నది వింటున్న ఆమె ముఖ కవళికల్ని హృదయంలో ముద్రించుకొని ఆమె చేష్టల్ని చేష్టలు ఉడిగి చూస్తూ ఆమె మాట లన్ని పాటలుగా అల్లుకుంటూ ఆమె సామీప్యంలో స్వర్గాన్ని ప్రపంచంలో మరెక్కడా పొందలేనంతటి అద్వితీయమైన ఆనందాన్ని పొందుతున్నాడతను.

లహరి అంతే. అతని సాహిత్యాన్ని చదివి పొంగిపోయి అతని సంస్కారానికి వ్యక్తిత్వానికి లొంగిపోయి తన కోరిక లన్నింటికీ అతడిని ఆలంబనంగా చేసుకొని అతడి కళ్ళలో కావ్యాల రూపు దాలుస్తున్న తనను తాను చూసుకుంటూ అతని చేతుల్లో పరవశిస్తూ అతడిని ప్రేమించింది.

ఆ రోజు యూనివర్సిటీ నుంచి వెళ్ళిపోతూ మెయిన్ గేట్ దగ్గర లహరి కనుపించటంతో స్కూటరు ఆపి, "గుడ్ మార్నింగ్!" అన్నాడు కళ్యాణ్.

"గుడ్మార్నింగ్! ఈ రోజు కాలేజికి శ్రీదేవి రాలేదేం?" అని అడిగింది.

"తల నొప్పిగా ఉందని పడుకుంది. ఈ




టైములో మీరిక్కడ ఉన్నారేం?" అని అడిగాడు

"కాలేజీ స్ట్రైక్. ఎక్కడికైనా వెళదామని ఇక్కడ నిలబడ్డాను" అంది.

"అలాగా?" అన్నాడు కల్యాణ్.

"మీరెక్కడికి బయలుదేరారు?"

"నేనూ మీలాగే" అన్నాడు నవ్వుతూ.

'ఏం చేద్దాం అన్నట్లు' మొహం పెట్టింది లహరి.

"ఏదైనా పార్క్‌కు వెళ్ళి కాసేపు కూర్చుందామా?" అనిఅడిగాడు కల్యాణ్ ఆమె ఏమంటుందో అనుకుంటూ ఎదురుచూస్తూ.

"అలాగే" అని స్కూటర్ ఎక్కి కూర్చుంది లహరి.

ఊరికి చివరగా ఉన్న పార్కుకు వచ్చి ఒక చెట్టు చాటున గడ్డిలో కూర్చున్నారు ఇద్దరూ. తనకు పరిచయమైన రోజున కట్టుకున్న ఆకుపచ్చని చీరనే కట్టుకుని అప్సరసలా వెలిగిపోతూంది లహరి. ఆమెను చూస్తూ కూర్చున్నాడు కల్యాణ్.

"ఏమిటలా మౌనంగా చూస్తూ కూర్చున్నావు?" లహరి కొంటెగా చూస్తూ అంది.

"ఉహుఁ. ఏం లేదు." తడబడుతూ చూపులు మరల్చుకున్నాడు.

"ఏదైనా కొత్త కథ గురించా?" అడిగింది మళ్ళీ కాదని తెలిసీ.

"కాదు." కల్యాణ్.

"అయితే అంత చెప్పకూడనిదా నాకు కూడా?" బుంగమూతి పెట్టి ముద్దుగా అంది.

"ఏం లేదు, లహరీ. ఒక అందని అందాన్ని గురించి ఆలోచిస్తున్నా" అన్నాడు కాస్త బాధగా. దూరంగా మేఘాల్ని చూస్తూ. వాళ్ళిద్దరి మధ్య ఉన్న కులం, పెద్దలు, ఆర్థిక స్థితి అతనికి గుర్తు వస్తున్నాయి.

"అందదని ఎందుకనుకోవాలి? అడిగితే అందుతుందేమో?" ఆమెలో అన్నిటినీ కాదని అతడిని తన వాడుగా చేసుకోగలననే ధీమా.

"లహరి!" అంటూ ఆమె వైపు తిరిగాడు.

సిగ్గుపడుతున్నట్లు తల వంచుకుంది లహరి. ఒక గొంగళి పురుగు లహరి చీర అంచులపై నుండి పాకుతూ పైకి వస్తూంది. దాన్ని చూసి కెవ్వున అరిచి అతణ్ణి పట్టుకొంది లహరి. ఆమె అలా పట్టుకోవడంతో పొంగిపోతున్న సముద్రం లాంటి ఆనందంతో — "ఏమైంది, లహరీ?" అని అడిగాడు.

బెదిరిపోయిన ముఖంతో భయంగా "అది" అంటూ పురుగును చూపించింది లహరి.

"ఇంతేనా!" అంటూ దాన్ని దూరంగా విసిరాడు కల్యాణ్. ఆమె చెయ్యి ఇంకా అతని చేతుల్లోనే ఉంది. ఎక్కడ జారిపోతుందో అన్నట్లు గట్టిగా పట్టుకున్నాడామె చేతిని. నక్షత్రంలా పొదిగిన ఎర్రని రాళ్ళతో మెరుస్తూంది ఆమె వేలికి ఉంగరం. మెల్లగా చేయి విడిపించుకుంది లహరి.

"ఉంగరం చాలా బాగుంది, లహరీ!" అన్నాడామెను చూస్తూ.

మాట్లాడకుండా అది తీసి అతని చేతిలో పెట్టింది లహరి.

దాన్ని చేతిలోకి తీసుకొని, కొద్ది క్షణాల క్రితం

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

## దుర్మతి ఉగాది నవలల పోటీ

దుర్మతి ఉగాది సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నవలల పోటీ నిర్వహిస్తున్నది. నవలల ఎన్నికలో ఎప్పుడూ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికదే అగ్రతాంబూలం అని పాఠకులకు తెలుసు. మంచి నవలలను మాత్రమే ఎన్నిక చేసి ఉత్తమ రచయితలను, రచయిత్రులను ప్రోత్సహించడం మా సంప్రదాయం. ఈసారి కూడా ప్రముఖ రచయితలు, రచయిత్రులు, కొత్తవారు ఇతోధికంగా పోటీలో పాల్గొంటారని ఆశిస్తున్నాము.

| | |
|---|---|
| మొదటి బహుమతి | రు 5,000 |
| రెండవ బహుమతి | రు 3,000 |
| మూడవ బహుమతి | రు 2,000 |

### నిబంధనలు

★ నవల ఆరటావు సైజు (ఫూల్‌స్కేప్) కాగితాలలో 250 పుటలు ఉండాలి.

★ సిరాతో కాగితానికి ఒక పక్కనే వ్రాయాలి.

★ నవల వస్తువు తెలుగువారి జీవితానికి సంబంధించినదై ఉండాలి.

★ అనువాదాలు, అనుసరణలు పోటీకి పనికిరావు.

★ కవరుపైన 'ఉగాది నవలల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

★ బహుమతి పొందని నవలల్లో యోగ్యమైనవి వారపత్రికలో మామూలుగా ప్రచురించుకొనే హక్కు మాకు ఉన్నది.

★ ప్రచురణకు స్వీకరించని నవలలు తిప్పి పంపే నిమిత్తం తగినంత పోస్టేజి అంటించిన, అడ్రసు ఉన్న కవరు నవలతో జత పరచవలసి ఉంది. లేకపోతే తిప్పి పంపడం సాధ్యం కాదు.

★ ఈ విషయంలో ఇతర ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.

★ కలం పేరు ఉపయోగించే వారు అసలు పేరు, పూర్తి చిరునామా హామీ పత్రంతో ఇవ్వాలి.

★ బహుమతుల నిర్ణయంలో, సాధారణ ప్రచురణకు అంగీకరించే నవలల విషయంలో ఎడిటర్ నిర్ణయం తుది నిర్ణయం.

★ నవలలు "ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, దోమల్‌గూడ, హైదరాబాదు—500 029" అడ్రసుకు పంపవలసి ఉంది.

నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 31 జనవరి 1981

భయంతో తన వక్షం మీదికి ఒరిగిపోయిన లహరి స్పర్శ లోని పులకింతల ప్రవరుక్తిలోకి వెళ్ళిపోయాడు కల్యాణ్.

"ఎంత సేపలా చూస్తావు దాన్ని?!" ముసి ముసిగా నవ్వుకుంటూ అడిగింది లహరి.

"ఓ!" అని ఆమెకు అందివ్వబోయాడు.

చేయి ముందుకు చాచింది, మీరే తొడగండి అన్నట్లు.

చేతికి అందివ్వబోయాడు కల్యాణ్.

"ఊహూఁ. మీరే తొడగండి."

"దాని అర్థం నీకు తెలుసా, లహరీ?"

"తెలియదు." నవ్వుతూ అంది.

"చెప్పనా?"

"వద్దు. తొడగండి."

"అర్థం తెలియకుండా తొడగమంటే ఎలా?"

"తర్కం వద్దు. ప్లీజ్!" అర్థింపుగా అంది లహరి.

"ఆలోచించే అడుగుతున్నావా, లహరీ?"

"అన్నీ ఆలోచించే అంటున్నాను, కల్యాణ్."

ఆమె వేలికి ఉంగరం తొడిగాడు. ఇద్దరిలోనూ ఏదో పులకింత. ఆ క్షణం నుంచి ఎక్కడ చూసినా వాళ్ళే. వాళ్ళే ఒక ప్రపంచం అయినట్లు, ప్రపంచంలో వాళ్ళిద్దరి ఉనికి మాత్రమే సత్యం అయినట్లు, ఒకరి కొకరు తప్ప మరేవీ కనిపించనట్లు, ఒకరు గీతంగా, ఒకరు రాగంగా, ఒకరు హృదయంగా, ఒకరు దేహంగా, ఒకరు గేయంగా, ఒకరు భావంగా, ఒక్కరే ఇద్దరై, ఇద్దరూ ఒక్కరై కలిసిపోయారు కల్యాణ్ లహరులు.

ఆరు నెలల కాలం గడిచి పోయింది, వారి ఆనందానికి ఏ అంతరాయమూ రాకుండా.

'నాలుగు గంటలకే వస్తానన్న లహరి అయిదయినా ఇంకా రాలే దేమిటా?' అని ఆలోచిస్తూ వాళ్ళిద్దరూ మామూలుగా కూర్చునే చెట్టు కింద కూర్చున్నాడు కల్యాణ్. కొద్ది రోజుల క్రితం వాళ్ళ ఇంట్లో తనను కలుసుకోవటం వల్ల గొడవ అవుతోందని, కలుసుకో వద్దని ఆంక్షలు విధిస్తున్నారని చెప్పింది లహరి. మళ్ళీ ఏదైనా జరిగిందేమో అని ఆలోచిస్తున్న కల్యాణ్‌కు దూరంగా దీన వదనంతో వస్తున్న లహరి కనిపించింది.

ఎర్రని కళ్ళతో ఎదురుగా వచ్చి కూర్చుంది. ఏడ్చి, ఏడ్చి అలిసి పోయినట్లు ఉంది ఆమె ముఖం.

"ఏం లహరి, అలా ఉన్నావు?" అని అడిగాడు కల్యాణ్.

అతని రెండు చేతులతో మోహాన్ని కప్పుకుని భోరున ఏడ్చేసింది లహరి. ఆమెను దగ్గరకు తీసుకుని కన్నీళ్ళు తుడుస్తూ—"అస లేం జరిగింది, లహరీ?" అంటూ ప్రశ్నించాడు లాలనగా.

కొద్ది సేపు ఏమీ మాట్లాడలేదు లహరి.

"నే నొకటి చెబుతాను. చేస్తావా, కల్యాణ్?" అని అడిగింది దీనంగా.

"ఏమిటి, లహరీ? నీ కోసం ఏం చెయ్యమంటావు? చెప్పు."

"ఈ రోజునుంచీ నన్ను... నన్ను మరిచిపో, కల్యాణ్!" అంది ఆపలేక అంటూ.

"లహరీ!" అన్నాడు ఉద్వేగంగా కల్యాణ్.


"అవును, కల్యాణ్. మన ఇద్దరికీ పెళ్ళి అన్నది ఈ జన్మలో జరగదు. మన కలలు, పెంచుకున్న ఆశలు అన్నీ కల్లలుగానే మిగిలిపోతున్నాయి." కన్నీళ్ళు కారుతున్నాయి లహరి కళ్ళ నుండి.

"లహరీ! నువ్వేమంటున్నావో నీకు తెలుస్తోందా?" బాధగా అన్నాడు కల్యాణ్.

"ఏం చెయ్యను, కల్యాణ్? ఎంత ప్రయత్నించినా, ఎన్ని విధాల చెప్పినా, ఎంత మొండికేసినా మా ఇంట్లో మన పెళ్ళికి అంగీకరించటం లేదు. మనం ఇలా స్నేహితులుగా మిగిలి పోవటమే మంచిదేమో!"

"ఏమిటి, లహరీ, నువ్వనేది? మీ ఇంట్లో కాదన్నంత మాత్రాన మన పెళ్ళి ఆగిపోతుందా? మన మేమీ మైనర్లం కాదుగా? మనమే చేసుకుంటే ఆపే దెవరు? ఆ తరవాత వాళ్ళే అంగీకరిస్తారు" అన్నాడు ఆశగా, ఆవేశంతో.

"లేదు, కల్యాణ్. నీకు తెలుసుగా—ఇన్నాళ్ళూ వాళ్ళు పంచిన ప్రేమను కాదని వాళ్ళను ఎదిరించి



# జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



## జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

## జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

## కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



# కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-44-232 TL


రాలేను, కల్యాణ్." తల వంచుకుని అంది లహరి.

"నన్ను ప్రేమించినప్పుడు, నాలో ఆశలు రేపినప్పుడు, నీతో కలిసి తిరిగినప్పుడు ఇవి నీకు గుర్తుకు రాలేదా, లహరీ?" తీవ్రంగా ఉంది కల్యాణ్ స్వరం.

"అప్పుడు ఒప్పించగలననే నమ్మకంతో ఉన్నాను, కల్యాణ్."

"ఈ సమస్య గురించి నేను మొదటినుంచి నీకు చెబుతూనే వచ్చాను, లహరి. అయినా, నువ్వు వినలేదు. నాలో ఆశలు రేపి, నీ కళ్ళతో నాకి ప్రేమ ప్రపంచాన్ని చూపించి, నువ్వు లేకపోతే లోకమే లేదనేటట్లు చేసి, ఇప్పుడిలా సమాధానం ఇస్తే నేనేం కావాలి?" జలపాతంలా దొర్లిపోతున్నాయి అతని కళ్ళలో నీళ్ళు.

లహరి మౌనమే అతనికి సమాధానమయింది.

"చెప్పు లహరీ— నన్నేం చెయ్యమంటావు?"

"హాయిగా నా కంటే అన్నిటిలోనూ గొప్పదయిన అమ్మాయిని చూసి పెళ్ళి చేసుకో, కల్యాణ్" అన్నది. ఆమెకు బాగా తెలుసు-తనను తప్ప మరెవ్వరినీ అతడు చేసుకోలేడని.

"చేసుకోగలననే అనుకుంటున్నావా, లహరీ?"

మౌనమే మళ్ళీ సమాధానమయింది.

"చేసుకోగలిగితే ఇంత బాధ ఎందుకు అనుభవిస్తాను, లహరీ? నిన్ను ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించినందుకు మంచి పాఠం చెప్పావు!" బాధగా నిష్ఠురంగా అన్నాడు కల్యాణ్.

విడిపోదామన్నట్టు ఒకరి నొకరు మౌనంగా చూసుకుంటున్నారు ఇద్దరూ. ముందుగా లహరే లేచింది. "చీకటి పడింది - వెళతా, కల్యాణ్" అంది.

"నన్ను చీకటిలోనే ఉండమని వెళుతున్నావు కదూ?"

ఏడుస్తూ చివరిసారిగా అన్నట్టు కల్యాణ్ పెదవులపై గాఢంగా ముద్దు పెట్టుకుని, వెనక్కు తిరిగి తిరిగి చూస్తూ వెళ్ళిపోయింది లహరి.

ప్రపంచపు ద్వీపంలో తను ఒక్కడే అయినట్టు, తన కోసం ఎవ్వరూ లేనట్టు, బాధ అంతా తన సొంతమే అయినట్టు, విరాగి అయిపోయాడు కల్యాణ్.

"లహరికి పెళ్ళట, అన్నయ్యా. నీకు తెలుసా?" అంది శ్రీదేవి, వారం రోజుల తరవాత.

"నీ కెలా తెలుసమ్మా?" అన్నాడు నెమ్మదిగా, అంతవరకూ ఏదో ఒక క్షణంలో తిరిగి లహరి తన చెంతకు వస్తుందన్న నమ్మకం పగిలి పోవటంతో.

"నిన్న నిశ్చయ తాంబూలాలు పుచ్చుకున్నారట. మా ఫ్రెండ్ చెప్పింది. సమాధానం విని వేగంగా వెళ్ళిపోతున్న అన్నయ్యను చూసి బాధగా నిట్టూర్చింది శ్రీదేవి.

లహరి ఇంటి కాంపౌండ్ గేటు తీసుకుని లోనికి వెళ్ళబోతున్న కల్యాణ్ వరండాలో బాధగా కూర్చుని శూన్యంలోకి చూస్తున్న లహరి కనుపించింది. చప్పుడుకు తిరిగి చూసి కల్యాణ్ కనుపించడంతో లేచి నిలబడింది లహరి. ఆమెకు దగ్గరగా వచ్చాడు కల్యాణ్.

"పెళ్ళి చేసుకుంటున్నావటగా?" అని అడిగాడు.

'అవును' అన్నట్లు కన్నీళ్ళతో తల స్పైకి క్రిందికి ఊపింది.

'విష్ యూ ఎ హేపీ మారీడ్ లైఫ్, అని గిరుక్కున వెనక్కు తిరిగాడు కల్యాణ్.

"ఇంకా ఏముందని జీవితానికి, ఏం మిగిలిందని, ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమించిన లహరి మరొకరికి సొంతం అవుతూంది. ఇన్ని రోజులుగా కట్టుకున్న కలలు కంటికోట పగిలి కన్నీళ్ళు కారుతున్నాయి. ప్రతిక్షణం, ప్రతిచోట ఏదో ఒక జ్ఞాపకం కదిలి అశాంతిపాలు చేస్తూంది. ఎక్కడ ఏం చేస్తున్నా, ఎదలో లహరి స్మృతులు. జీవితానికి అర్థం లేకుండా వ్యర్థం అవుతూంది. ఏమీ లేక శూన్యంగా ఎందుకు బ్రతకాలి? వారం రోజులనే భరించలేక పోయిన బాధను జీవితమంతా ఎలా భరించాలి?, అనుకుంటూ ఒక నిర్ణయానికి వచ్చిన వాడిలా నిద్రమాత్రల సీసాను ఖాళీ చేసి నిద్రలోకి ఒరిగిపోయాడు కల్యాణ్.

కల్యాణ్‌ను మొదటి నుంచి గమనిస్తున్న శ్రీదేవి ఎంతకూ లేవని అన్నయ్యను చూసి అనుమానం రావటం, అతన్ని హాస్పిటల్‌కు తరలించటం జరిగింది. సాయంత్రం వరకు శ్రమ పడవలసి వచ్చింది డాక్టర్లు అతన్ని బ్రతికించటానికి.

అన్ని పర్వతం బ్రద్దలైనంత బాధతో లహరి మనస్సులో సంఘర్షణ ప్రారంభమైంది. తనను ప్రాణంగా ప్రేమించి, తన కోసం జీవితాన్నే త్యాగం చేయబోయిన కల్యాణ్‌ను కేవలం తల్లిదండ్రుల మాట కోసం ఎందుకని వదులుకోవాలి? అంత త్యాగం వీళ్ళు చెయ్యగలరా? ఎందుకని వాళ్ళు చెప్పిన వ్యక్తినే చేసుకోవాలి? ఎదిరించి వెళ్ళిపోవాలి. అంతే, నిశ్చయించుకుంది లహరి.

హాస్పిటల్ గదిలోకి వచ్చిన లహరిని చూడగానే అక్కడ ఉన్న అందరూ బయటికి వెడి చారు, వాళ్ళకు ఏకాంతం ఇవ్వటానికి.

కుంభవృష్టి కురుస్తున్న కళ్ళతో "ఎందుకు ఇలా చేశావు, కల్యాణ్?" అంటూ అతని ఎదపై వాలిపోయింది.

అంత బాధలోను, నీరసంలోను లాలనగా ఆమె వీపు నిమిరి వోదార్చాడు కల్యాణ్.

"వచ్చేశాను, కల్యాణ్ నీకోసం అందరినీ ఎదిరించి, కుదిరిన సంబంధాన్ని కాదని నీతోనే, నీదానిగా జీవితాంతం ఉండటానికి వచ్చేశాను" అంది కన్నీళ్ళు తుడుచుకుంటూ.

"చాలా ఆలస్యంగా వచ్చావు, లహరీ, భౌతికంగా బ్రతికినా, మానసికంగా రాత్రే చనిపోయాను నేను. నేను చనిపోయేటంత స్థితికి వస్తే తప్ప నీలో కదలిక రాలేదు. నిన్నటి వరకూ నువ్వే సర్వస్వానివని, నీతో ఉన్న అనుబంధమే నిజమని, శాశ్వతమని నమ్మాను. నేను చనిపోయి ఉంటే ఏం చేసేదానివి? అందుకే మనం ఇప్పటిలా స్నేహితులుగానే మిగులుదాం" అన్నాడు నిదానంగా కల్యాణ్.

"కల్యాణ్! ఏమిటి నువ్వంటున్నది?" ఆర్తిగా అతని ఎదపై నుంచి లేచి అంది.

"ఒక నాడు నువ్వన్నదే, లహరీ.

"అలా — అంటే నన్ను వెళ్ళిపొమ్మని, నాకు స్థానం లేదని అనేగా నువ్వనేది?" ఏడుస్తూ రోషంగా అడిగింది.

మౌనంగా బాధగా కళ్ళు మూసుకున్నాడు కల్యాణ్. వెళ్ళి పోయింది లహరి.

* * *

తాగటం కూడా మరిచి శ్రద్ధగా వింటున్న వాళ్ళను చూసి చెప్పటం ఆపి చుట్ట వెలిగించాడు డాక్టర్.

"తరవాత ఏముయ్యింది?" అని అడిగాడు విజయ్.

"ఏమీ కాలేదు. వాళ్ళిద్దరూ అలాగే మిగిలి పోయారు" అన్నాడు డాక్టర్.

"ఈ కథకు ఏ పేరు పెడితే బాగుంటుంది?" డాక్టరే అడిగాడు.

"నింగి—నేల" అన్నాడు. గిరిధర్ అతడి కళ్ళు వర్షిస్తున్నాయి.

"ఈ కథలోని కల్యాణ్ ఇక్కడే—అంటే మన నలుగురిలోనే ఉన్నాడు" అన్నాడు డాక్టర్.

"ఎవరు? మీరేనా?!" కుతూహలంగా అడిగాడు విజయ్.

"నో! నేను కాదు. గిరిధరే కల్యాణ్" అన్నాడు డాక్టర్.

"ఆఁ" అన్నారు ఇద్దరూ ఒకేసారి.

"మరి లహరి?" జగదీష్.

ఉమెన్స్ కాలేజీలో లెక్చెరర్‌గా ఉన్న లహరి." డాక్టర్, అందరూ మౌనంగా ఉండిపోయారు.

"పోనీ, ఇప్పుడయినా వాళ్ళు కలుసుకో వచ్చుగా? అని అడిగాడు జగదీష్.

"కలుసు కోవచ్చు, కాని, వాళ్ళ అహంభావం వాళ్ళకు అడ్డు వస్తూంది. ఆ రోజు బాధలో ఉండి కాదన్నాడేకాని ఇంకా ఆమెనే ప్రేమిస్తున్నాడు గిరి. ఆమే వచ్చి పిలవకూడదూ అని ఆశ. వెళ్ళి అడగటానికి ఆ రోజు కాదన్నానే—మళ్ళీ అడిగితే ఏమంటుందో అన్న అనుమానం. ఆమె కూడా అంతే. ఆ రోజు అందరినీ ఎదిరించి వస్తే కాదన్నాడే. ఈ రోజు అతడే వచ్చి పిలవకూడదా అన్న ఆశ. ఆమే వచ్చి అడిగితే ఏమంటాడో అన్న అనుమానం ఎవర్ని ఎవరు ముందుగా పిలవాలో తెలియక ఇలా ఉంటున్నారు." నిట్టూర్చాడు డాక్టర్.

"గిరి! మీలో నింగి ఎవరు, నేల ఎవరు?" ని ప్రశ్నించాడు జగదీష్.

"ఇప్పటిలోనూ ఆమే ఉన్నత మయినది ఎప్పుడూ, నింగి లహరే" అన్నాడు కన్నీళ్ళు తుడుకుంటూ గిరి. ★

(సంతోషాన్ని, విషాదాన్ని సమంగానే ఇచ్చిన లలితకు — శైలూ

### ఏం చేస్తున్నట్లు?

అబ్బాయిని వెతకటానికి బయలు దేరాడు. ఒక పెద్దమనిషి, తన బంధువులతో కలిసి. . ఒక కుర్రాడిని చూచాడు. అంద చందాలు, చదువు, రంగు అన్నీ నచ్చాయి.

"ఏం చేస్తున్నావు నాయనా?" అని అడిగారు.

"మా పెద్దన్నకు సాయం చేస్తున్నానండి" అన్నాడు కుర్రాడు.

"ఆయనేం చేస్తుంటారు."

"ఇంకా ఏమీ చెయ్యటం లేదండి. ఏం చెయ్యాలా అని ఆలోచిస్తున్నాడండి" అన్నాడు.

-శేఖర్

